నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శుక్రవారం | సెప్టెంబర్ 01, 2023 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వజ్జపల్లి గ్రామంలో గైని కాశయ్య మృతిచెందడంతో అతని అంత్యక్రియలకు గానూ బీఆర్ఎస్ నాయకులు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు పథకం సతీష్ గురువారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం నర్సయ్య, ఉపసర్పంచ్ ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కలిగోట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు లస్మయ్య, ఏఎంసీ డైరెక్టర్ రామారావు, రాములు, భాస్కర్, సురేష్, రాజేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి



నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి గ్రామానికి చెందిన ఉప్కల చిన్న అంజయ్య (50) అనే వ్యక్తి కోటగిరి నుంచి ఎత్తోండ వెళ్లే ప్రధాన రహదారిలోని ఎత్తొండ వాగు వద్ద అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు ఎస్సై సందీప్ గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. అంజయ్య బుధవారం సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో మృతుని అన్న ఉప్కల అంజయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా.. వాగు కింద మృతదేహం లభించడంతో ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పంచనామా అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల

పోరుబాట

ముగిసిన సమ్మె.. త్వరలో భవిష్యత్ కార్యాచరణ

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి

సమగ్ర శిక్ష పరిధిలోని ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఉద్యోగులు గత నాలుగు రోజులుగా సమ్మె బాట పట్టారు. సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టీలు, పిఈటిలు, పిటిఐలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఐఈఆర్పిలు, మెసెంజర్లు, సిఆర్పిలు సమ్మె బాట పట్టారు. దాంతో ఎంఈఓ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి.

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖలో స్పెషల్ ఆఫీసర్లు 504, పీజీ సీఆర్టీలు 1981, సీఆర్టీలు 3636, పీఈటీలు 478, అకౌంటెంట్లు 502, ఏఎన్ఎంలు 479, బోధనేతర సిబ్బంది. 5132, ఎంఐఎస్లు 491, సీసీఓలు 468, ఐఈఆర్పిలు 970, మెసెంజర్లు 570, పీటీఐ 2436, సీఆర్పీలు 1836, సిస్టం అనలిస్టులు 23, టెక్నికల్ పర్సన్లు 29, ఏపీవోలు 33, ఆపరేటర్స్ 87 మొత్తం 19,655 మంది పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే విధాన పరమైన నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఈ ఉద్యోగులు చాలా కీలకం. చాలీ చాలని వేతనాలతో పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేయడం లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గతంలో ఉద్యమాలు చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోవడంతో నెల రోజుల క్రితం సమగ్ర శిక్ష ఉద్యోగులు చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు. ఇటీవల ముఖ్యమంత్రి ఆర్టీసీ ఉద్యోగు లను ప్రభుత్వంలో విలీనం చేయడం, వీఆర్ఎలను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకోవడంతో విద్యాశాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరూ తమను కూడా రెగ్యులరైజ్ చేస్తారని ఎదురుచూస్తున్నారు.

తెలంగాణ వ్యాప్తంగా 475 కేజీబీవీలు, 29 అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు (హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలు మినహాయించి) ఉన్నాయి. వీటిలో 6 నుంచి 10వ తరగతి వరకు బోధించేవి 230. 6 నుంచి 12వ తరగతి వరకు బోధించేవి 245. కేజీబీవీలలో 1,25,380 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్ లలో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగులే. కష్టపడి పనిచేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న కేజీబీవీ ఉద్యోగులకు ప్రోత్సాహం కరువైంది. స్పెషల్ ఆఫీసర్ల నుంచి వర్కర్ల వరకు శ్రమ దోపిడీకి గురవుతున్నారు.

ఇవి డిమాండ్లు..

సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు వారి పోస్టుకు అనుగుణంగా కనీసం బేసిక్ పే ఇవ్వాలని, ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, అందరికీ హెల్త్ కార్డులు ఇచ్చి నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లకు(పీటీఐ) 12 నెలల వేతనం అందించాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. సమగ్ర శిక్షలో భాగంగా ఎంఈఓ కార్యాలయాలు పనిచేస్తున్న సిఆర్పి లు వారి విధులలో భాగంగా విద్యార్థుల వివరాల నమోదు, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పాఠశాలల్లో అమలుపరచడానికి ఉపాధ్యాయులకు ఎంతో సహకరిస్తున్నారు. వారి విధులలో భాగంగా చాలాసార్లు పని ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారు. అలాగే మెసెంజర్లు, ఐఆర్టీలు, కంప్యూటర్ ఆపరేటర్లు చాలిచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. అయిన ప్రభుత్వం వీరిని పట్టించుకోవడం లేదు.

ఉపాధ్యాయులతో సమానంగా పనిచేసిన..

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం అరకొర వేతనం అందిస్తుంది. పేరులోనే పార్ట్ టైం ఇన్స్ ట్రక్టర్ గా ఉన్న పాఠశాలలో పుల్ టైం గా పని చేస్తున్నారు. దాంతో వేరే పని చేయలేక చాలిచాలని వేతనంతో కుటుంబాలు పోషించుకోవడానికి సతమతమవుతున్నారు. అది కూడా 11 నెలలు పాటు మాత్రమే వేతనం రావడంతో ఒక నెల వేతనం నష్టపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లుగా నియమితులైన పీటీఐ లు నిబంధనల ప్రకారం పార్ట్ టైం టీచర్లుగా పని చేయాలని ఉన్న కానీ వారిని అధికారులు ఫుల్ టైం గా కొనసాగిస్తున్నారు. దాంతో ప్రభుత్వం అందించే వేతనంతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడవలసి వస్తుంది. అంతేకాకుండా సంవత్సరానికి 11 నెలలు వేతనాలు ఇవ్వడంతో మరో నెల వేతనం నష్టపోతున్నారు. కావున ప్రభుత్వం ఈటీఐలకు 12 నెలలు వేతనంతో పాటు ఉద్యోగాలను క్రమబద్ధకరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఉధృతమవుతున్న ఉద్యమం....

2012 నుంచి నేటి వరకు సంవత్సరాలుగా సమగ్ర శిక్ష విభాగంలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారందరిని ప్రభుత్వం తక్షణమే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చట్టం ప్రకారం కనీస వేతనం అమలు చేయవలసి ఉన్న ప్రభుత్వం వాటిని విస్మరిస్తుందని ఉద్యోగులు వాపోయారు. వేరే శాఖలలో ఉన్న ఉద్యోగులను క్రమబద్ధకరించిన ప్రభుత్వం తమను సైతం న్యాయం చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఎన్నికల వాతావరణం నెలకొనడంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి ఉద్యమాలను ఉధృతం చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం ఉండడంతో అప్పటివరకు తమ డిమాండ్లను పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధకరించాలని కోరుతున్నారు. లేనియెడల ప్రభుత్వంతో తాడోపేడు తేల్చుకడానికి ఉద్యమాలను ఉధృతం చేస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రాలలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తాత్కాలికంగా ముగిసిన సమ్మె

సమ్మెను తాత్కాలికంగా బుధవారంతో ముగించామని, మరో సారి సమావేశమై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామని వారు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- ప్రజలు గమనించాలి
- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంబం గ్రామ పంచాయతీ పరిధిలోని అంబం, లక్ష్మీపూర్ క్యాంప్, కొందాపూర్ గ్రామాలలో జరిగిన రూ.1.55కోట్ల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమల ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలలో స్పీకర్ పోచారం మాట్లాడుతూ.. దేశంలో 28 మంది ముఖ్యమంత్రులు ఉన్నారని, ఆ ముఖ్యమంత్రులు తెలంగాణ రాష్ట్రంలాగా రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు సరఫరా, మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రజలు గమనించాలన్నారు. రైతుబంధు పథకం ద్వారా ఒక్క బాన్సువాడ నియోజకవర్గంలోనే 66,670 మంది రైతులకు ఇప్పటి వరకు రూ.800 కోట్ల నగదు అందించామన్నారు. రైతుబీమా పథకం ప్రపంచంలో కేవలం మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉన్నదన్నారు. దురదృష్టవశాత్తు రైతు చనిపోతే రైతుబీమా పథకం ద్వారా వారం రోజులలో ఆ కుటుంబానికి అయిదు లక్షల రూపాయలు ఇస్తున్నామని గుర్తు చేశారు. రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేశామన్నారురు. కష్టమైనా, నష్టమైనా రైతులకు ఇబ్బందులు కలగకూడదని పండిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామన్నారు. పక్కనే ఉన్న మహారాష్ట్రలో పండించిన పంటలను కొనే దిక్కు లేదని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్ళు నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి వస్తున్నాయాన్ని అన్నారు. భవిష్యత్తులో నిజాంసాగర్ ఆయకట్టులో సాగునీటికి కొరత ఉండదని, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలు మన రాష్ట్రంలో మాత్రమే ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని వివరించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.12,000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, బాన్సువాడ నియోజకవర్గంలో 41,500 మందికి పెన్షన్లు అందుతున్నాయన్నారు. బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. రాష్ట్రంలో మాత్రమే 57 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వటం ఇస్తున్నామని వివరించారు. పక్కనే ఉన్న మహారాష్ట్రలో 80, సంవత్సరాలు దాటితేనే పెన్షన్, అది కూడా వెయ్యి రూపాయలు మాత్రమేనని, కర్ణాటకలో రూ.500లే ఇస్తున్నారని వివరించారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ద్వారా లక్షా నూటపదహారు రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన కేసీఆర్ అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 14 లక్షల మంది ఆడబిడ్డలకు పదివేల కోట్ల రూపాయలు అందాయన్నారు. నియోజకవర్గంలో 14వేల మందికి 130 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం ఇచ్చామన్నారు. గర్భవతి అయిన ఆడబిడ్డకు పౌష్టికాహారం అందించడానికి కోడిగుడ్డుతో అంగన్వాడీ కేంద్రాలలో కడుపు నిండా అన్నం పెడుతున్నారని వివరించారు. బలం కోసం న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు అయ్యాయని, మెజారిటీ ఇళ్ళ నిర్మాణం పూర్తయి లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారన్నారు. మిగిలిన వారికి మూడు లక్షల రూపాయల గృహలక్ష్మి పథకంలో ఇంటిని మంజూరు చేస్తానన్నారు. 'ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశానని, నా శక్తికి మించి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేశాను. ప్రజలు అడిగిన పనులకు నిధులు చేశాను. ఇక ప్రజలే ఆలోచించి ఆదరించాలి' అని అన్నారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ రాజాగౌడ్, ఎంపీపీ సుజాత, సర్పంచ్ కోర్వ భాగ్య భూషణం, జడ్పీటీసీ నారోజీ గంగారాం, మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, పత్తి రాము, వైస్ ఎంపీపీ సాయిలు, కో ఆప్షన్ మస్తాన్, సర్పంచ్‌లు ఖాదర్, గంగారాం తదితరులున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ

బీసీ రూ.లక్ష ఆర్థికసాయం

- ఎమ్మెల్యే షకీల్ ఆమెర్
- తెలంగాణలో అమలయ్యే పథకాలు ఎక్కడా లేవు
- బీసీలకు

రూ.లక్ష ఆర్థికసాయం చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకంలో భాగంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అర్హులైన వారందరికీ అందిస్తామని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన బీసీబంధు రూ.లక్ష ఆర్థికసాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ కుల వృత్తులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత రాష్ట్ర ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను ప్రభుత్వ అందిస్తుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళిత బంధు, బీసీ బంధు, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలు ఎక్కడ అమలు చేయడం లేదని అన్నారు. దేశాన్ని 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ 200 రూపాయల పింఛన్ ఇస్తే 9 సంవత్సరాల పరిపాలన కాలంలోనే సీఎం కేసీఆర్ 2000 రూపాయల పింఛన్ అందించి తన పరిపాలన సత్తా ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలియజేశారని పేర్కొన్నారు. బోధన్ నియోజకవర్గంలో రూ.3000 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. హాస్పిటల్‌లో నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని, బాల్య వివాహం అరికట్టడానికి కల్యాణలక్ష్మి పథకం తెచ్చినట్లు తెలిపారు. బీసీబంధు రాలేదని ఎవరూ అసంతృప్తికి గురికావొద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామన్నారు. గతంలో దరఖాస్తు చేసిన వారిని సైతం అందిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే మైనారిటీ బంధు చెక్కులు ఇస్తామని, అలాగే రెండు రోజులలో డబుల్ బెడ్ రూమ్‌లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు అందిస్తామన్నారు. త్వరలో రెండో విడత దళితబంధు కార్యక్రమం ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా గొర్ల కుర్మలకు గొర్రెలను అందజేశారు. అనంతరం మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎంపీపీ బుద్దె సావిత్రి, జడ్పీటీసి లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, వైస్ చైర్మన్ సాలూర షకీల్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుద్దె రాజేశ్వర్, సాలూర మండల అధ్యక్షులు నరసయ్య, పట్టణ అధ్యక్షులు రవీంద్ర యాదవ్, నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మహిళలతో సందడిగా మారిన క్యాంప్ కార్యాలయం..

రక్షాబంధన్ పండుగ సందర్భంగా మహిళలు, మహిళ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కు రాఖీలు కట్టడానికి రావడంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మహిళలతో సందడిగా మారింది. మహిళలు ఎమ్మెల్యే షకీల్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా బోధన్ పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ బుద్దె సావిత్రి ఎమ్మెల్యే షకీల్ ఆమెర్‌కు, సీఐ ప్రేమ్‌కుమార్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పట్టని అధికారులు

- అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-వర్ని

అధికారులు గ్రామాల్లో సమస్యలు పట్టించుకోవడం లేదని సభ్యులు సభాదృష్టికి తీసుకొచ్చారు. మండల కేంద్రంలో సమస్యలు తాండవిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం లేదని, తద్వారా ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని వైస్ ఎంపీపీ దశ గౌడ్ మండల సర్వసభ్య సమావేశంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ లావణ్య అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలు ప్రధాన శాఖలకు సంబంధించిన అధికారులు గైర్హాజరయ్యారు. మండల కేంద్రంతో పాటు ఐదు గ్రామాలలో ప్రజలకు ఉన్న సమస్యలను ఎవరికి చెప్పాలని వైస్ ఎంపీపీ ఎంపీపీ లావణ్య ఎంపీడీఓ నీలావతిని నిలదీశారు. గ్రామాలలో ఇనుప కరెంట్ స్థంభాలు అలాగే ఉన్నాయని అన్నారు. దళిత వార్డు, అంగడిబజారు, డిస్ట్రిబ్యూషన్ 38/1 కెనాల్ ద్వారా నీరు నిలిచి సింగూర్ కాలనీ పూర్తిగా మునిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంగన్వాడీ సెంటర్ నిర్మాణం ఇప్పటి నిర్మాణం కాక రెండు ఏండ్లు అవుతుందని, నిదులు మంజూరు కాలేదని అని అధ్యక్షులను ప్రశ్నించారు. చందూర్ మండల పరిధిలో గల గ్రామాలలో పలు సమస్యలు ఉన్నాయని అధికారులు సర్వ సభ్య సమావేశానికి రాకపోతే సమస్యలు ఎవరికి చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు హాజరు కాకుండా పీఏలను పంపడం ఏమిటని అయన నిలదీశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదన్నారు. ఆర్అండ్‌బీ అధికారులు బస్టాండ్ నుంచి గ్రామానికి వచ్చే రోడ్డు వెడల్పు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని నిలదీశారు. సమావేశంలో ఎంపీడీఓ నీలావతి, ఎంపీవో తార చందు, ఏపిఓ తార చందు తదితరులు పాల్గొన్నారు.

ఎవరికి వరించేనో..?

జుక్కల్ కాంగ్రెస్ టికెట్ కోసం 'విద్య' దరఖాస్తు

- మరో ముగ్గురు ఆశావాహులు
- ఎవరికి వరిస్తుందోనని ఉత్కంఠ



గైక్వాడ్ విద్య

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం డోంగ్లి మండలంలోని పెద్దటాక్లి గ్రామానికి చెందిన విద్యావంతురాలు గైక్వాడ్ విద్య గాంధీభవన్లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్టు మాదిగలకే ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. పెద్దటాక్లీ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం విద్య దరఖాస్తు చేసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీలో జుక్కల్ నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశించే వారి సంఖ్య నాలుగుకు చేరింది. టికెట్ల సంఖ్య పెరగడం వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం జుక్కల్ అసెంబ్లీకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరనేది ఉత్కంఠగా మారింది.

బాజిరెడ్డిని కలిసిన గౌడ సంఘం నాయకులు



నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

బ్యాంక్ కాలనీ గౌడ సంఘం సభ్యులు బాజిరెడ్డిని గురువారం కలిసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘ ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్ బ్యాంక్ కాలనీ గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీహరి గౌడ్ సలహాదారులు రాజా గౌడ్, సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన ఆటో

తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ మోపాల్



మండలంలోని మంచిప్ప గ్రామం నుండి ప్రయాణికులను తీసుకొని వెళ్తుండగా ముదక్‌పల్లి చౌరస్తా పరిధిలో ఆటో అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఎక్కువమంది ప్రయాణించడం వల్ల అదుపు తప్పినట్టు సమాచారం. ఆటో డ్రైవర్‌తో కలిపి అందులో ఎనిమిది మంది ప్రయాణికులు ఉన్నారు. ఎవరికి ఏ ప్రమాదం జరగలేదని చిన్నచిన్న గాయాలతో బయటపడ్డారు. గాయాలు తగిలిన వారిని వెంటనే అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై ఎల్. రామ్ తెలిపారు. దాదాపు నెల రోజుల నుండి పోలీసులు తమ స్టేషన్ పరిధిలో ఉదయం మరియు సాయంత్రం సమయంలో తనిఖీలు నిర్వహిస్తూ ఫైన్ లు వేస్తున్నట్టు తెలిపారు. కొందరు ఆటో డ్రైవర్లు అజాగ్రత్తతో వెళ్లడం వల్ల ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నట్లు సమాచారం

ఆత్మీయ బంధం రాఖీ

నవతెలంగాణ-విలేకరులు

కంఠేశ్వర్:బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు జరిగాయి. బీసీ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ శ్రీలత బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులకు రాఖీలు కట్టారు. అనురాగానికి ఆప్యాయతకు చిహ్నమే ఈ పండుగ అని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. ప్రపంచంలో ఎక్కడ కూడ తోబుట్టువుల పండుగ అనేది లేదన్నారు. కేవలం పవిత్ర భారతదేశంలోనే మానవ సంబంధాలకు విలువను ఇచ్చే పండుగలు ఉన్నాయన్నారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యాడ శంకర్, విజయ్, సాయికృష్ణలకు రాఖీ కట్టారు.

కంఠేశ్వర్:పోలీస్ కార్యాలయంలో రాఖీ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండగ అని అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ ల్యాండ్ ఆర్డర్ జయరాం వెల్లడించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ కార్యాలయం సిబంది ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి నిర్వహించారు. ఈసందర్భంగా నిజామాబాదు డిప్యూటీ పోలీస్ కమీషనర్ ఎస్. జయరాం, పరిపాలన అధికారి శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, గోవింద్, ఆఫీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు.

ముప్కాల్: ముప్కాల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ౧ విద్యార్థినీలు ఒకరినొకరు రాఖీలు కట్టుకుని రాఖీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భాస్కరా చారి ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకల్ని చేపట్టారు. మహిళ కానిస్టేబుళ్లు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టారు. పోలీసు సిబ్బంది, కేజీబీవీ ప్రిన్సిపాల్ జీ.వినోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మూర్:పీయూసి చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి సోదరి కరుణ రాఖీ కట్టారు.. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:తమ కన్నవారింటికి ఆడబిడ్డల రాకతో గ్రామాల్లో సందడి నెలకొంది. రాఖీ పండుగతో సోదరీ సోదరుల అనురాగ బంధాలతో కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసింది. రాఖీ కట్టిన తోబుట్టువులకు సోదరులు బహుమతులను అందజేశారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద...

మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం వద్ద పలువురు మహిళలు బిఆర్ఎస్ నాయకులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్కచెల్లెళ్ల ఆశీర్వాదం పార్టీకి, రాష్ట్ర రోడ్లు భవనాలు గృహ నిర్మాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి కూడా అండగా ఉండాలన్నారు. రాఖీ కట్టిన అక్క చెల్లెలను, వారికి వారి కుటుంబలు బాగుండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింత గణేష్, రైతు విభాగం మండల అధ్యక్షులు బద్దం రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : బీజేపీ నాయకుడు పైడి రాకేష్ రెడ్డికి నియోజకవర్గ మహిళలు పలువురు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భగా మహిళలకు మోడీ వంట గ్యాస్ ధరలు తగ్గించారని అన్నారు. అతి త్వరలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో వస్తుందని, ప్రతి మహిళ సొంత ఇంట్లో ఉండే విధంగా అందరికీ ఇల్లు కట్టి ఇస్తామని అన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల వసతి గృహంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు కలిసి రాఖీలు కట్టించుకున్నారు. మనమందరం భారతీయులందరూ నా సహోదరులే అన్న పదాన్ని మర్చిపోవద్దని భారతదేశాన్ని మన తల్లిలా భావిస్తున్న భారతదేశంలో స్త్రీలందరినీ కూడా తల్లిలా చెల్లిలా భావించినప్పుడు అత్యాచారల రహిత భారతదేశం ఏర్పడుతుందని విద్యార్థి సేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు అనిల్, అరవింద్, మహేష్ పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ గోవర్ధన్‌కు తన సోదరీమణి శారద రాఖీ కట్టారు. రాఖీ పండుగను ప్రజలంతా ప్రేమానురాగాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసం కార్యకర్తలు , మహిళలతో సందడిగా మారింది. ధర్పల్లి మండలానికి చెందిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు తేలు సరిత, గంట జ్యోతి, సునీత ఎమ్మెల్యే బాజిరెడ్డికి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా స్వీట్లు తినిపించారు. తోడబుట్టిన అన్నాచెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్(రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా ప్రజలందరికీ ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గోవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందన్నారు. భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని వివరించారు. రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని తెలిపారు. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్ల ఆకాంక్షిస్తారని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వివరించారు .

కంఠేశ్వర్:అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఏఐఎండీఎస్ ఆధ్వర్యంలో మానవత సదన్, ఆనంద నిలయం, స్నేహసొసైటీలలో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మానవత్వం మరిచిపోయి బంధాలను బంధుత్వాలను దూరం చేసుకుంటున్న పరిస్థితులను చూస్తున్నామని అన్నారు. యువత కూడా అనేక చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి జీవితపు అస్థిత్వాన్ని కోల్పోతున్నారని తెలిపారు. జీవితపు పరమార్థాన్ని తెలియ చెప్పే విధంగా విద్యార్థిని విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించామన్నారు. సేవ చేసేగుణం విద్యార్థి దశనుంచే అలవాటు చేసే విధంగా విద్యార్థి సంఘం పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజాఉద్యమాలకు, ప్రజలు విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు అరునిక, మహాలక్ష్మీ, వరలక్ష్మీ మిత్ర అరునిమా గోపాల్, సాయి, గణేష్, నితిన్, అవినాష్, సిద్ధిరాం, శివ సాత్విక్ పాల్గొన్నారు.

వేల్పూర్:మండలానికి చెందిన ఏఎన్ఎంలు ఏపిఎం కిరణ్, సీసీ రవి, సీసీ ప్రకాశంకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ రాఖీ పౌర్ణమి పండుగ అని గుర్తు చేశారు . కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుం దన్నారు.



కంఠేశ్వర్ : పోలీసు కార్యాలయంలో రాఖీ వేడుకల్లో పాల్గొన్న పోలీసులు


ఆర్మూర్ : పైడి రాకేష్‌రెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు


నిజామాబాద్‌రూరల్ :బాజిరెడ్డికి రాఖీ కడుతున్న సోదరి


సీపీఎం జిల్లాకార్యదర్శి, నాయకులకు రాఖీ కడుతున్న గుడిసెవాసులు


ఆర్మూర్ : ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న సోదరి


ఆర్మూర్ : వసతిగృహంలో రాఖీ కడుతున్న విద్యార్థినులు


కమ్మర్‌పల్లి : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు



వేల్పూర్: ఐకేపీ ఆధ్వర్యంలో...


కంఠేశ్వర్ : బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాఖీ కడుతున్న సోదరి


ముప్కాల్ : కేజీబీవీలో...

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు హాజరు కావాలి

నవతెలంగాణ-ఏర్గట్ల

మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత(లెర్నింగ్)డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు దరఖాస్తు చేసుకున్న వారు వేల్పూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1 లోపు హాజరుకావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సెప్టెంబర్ 1 వ తేదీ శుక్రవారం తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన వారు, 2 వ తేదీన బట్టాపూర్, తొర్తి, 4న దోంచంద, గుమ్మిర్యాల్, 5న తడపాకల్ గ్రామానికి చెందిన వారు హాజరుకావాలని అన్నారు. 50 సంవత్సరాల వయస్సు నిండిన వారు రావొద్దని కోరారు. తమ తమ గ్రామాల్లో మైక్ ద్వారా చాటింపు చేయించుకోవాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగిలించిన నిందితులకు ఏడాది శిక్ష

నవతెలంగాణ-ఆర్మూర్

పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ కాపర్‌కాయిల్స్‌ను దొంగలించిన నిందితులకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వేముల దీప్తి తీర్పునిచ్చినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు గురువారం తెలిపారు. 2022లో అర్ధరాత్రి పూట పోలీస్ స్టేషన్ పరిధిలోని 4, బాల్కొండ పరిధిలో-5, ముప్కాల్ పరిధిలో-3, మెండోరా పరిధిలో-2, నంది పేట్ పరిధిలో -3 మొత్తం మొత్తం కలిపి 17 ట్రాన్స్ ఫార్మర్లను పగులగొట్టి అందులోని ట్రాన్స్ ఫార్మర్ ఆయిల్, కాపర్ కాయిల్స్ లను దొంగిలించిన నిందితులు పల్లిపాటి ఏసుదాస్-కూకట్ పల్లి-హైదరాబాద్, నర్ర శ్రీధర్-శాలిపేట్ గ్రామం, చిన్న శంకరంపేట్ మండలం, మెదక్ జిల్లా వీద్దరికీ శిక్ష విధించినట్లు తెలిపారు. మొత్తం 17 కేసులలో సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వరి నిందితులకు శిక్షపడుటలో తమదైన వాదనలు వినిపించారు.

దొంగతనం కేసులో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-ముప్కాల్

2022లో మండల కేంద్రంతో పాటు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మూడు ట్రాన్స్ ఫార్మర్లను పగులగొట్టి అందులోని ఆయిల్, కాపర్ కాయిల్స్ లను దొంగిలించిన నిందితులకు ఆర్మూర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వేముల దీప్తి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించినట్లు ఎస్ఐ భాస్కరా చారి తెలిపారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. నిందితులు పల్లిపాటి ఏసుదాస్, హైదరాబాద్ సిటీలోని కూకట్ పల్లికి చెందిన వారని తెలిపారు. ఈ నిందితుడిపై 3 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. కేసు విషయంలో ఆనాటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ బి.ప్రభాకర్ రెడ్డి సబ్ -ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్, పీ.రాజేశ్వరి పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిందితులకు శిక్షపడుటలో తమదైన వాదనలు వినిపించడం జరిగిందన్నారు. నిందితునికి శిక్ష పడుటలో ముప్కాల్ కోర్టు కానిస్టేబుల్ ఆఫీసర్ గంగాధర్ పూర్తి సహకారం అందించారని అన్నారు. ఈ సందర్భంగా కోర్టు గంగాధర్ ను ఎస్ఐ భాస్కర చారి అభినందించారు.

రవీంద్రభారతిలో జిల్లా కళాకారులకు సన్మానం



జిల్లా కళాకారులను సన్మానిస్తున్న రమణచారి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జానపద ఉత్సవాలు 33 జిల్లాల కళాకారులతో నిర్వహించి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులను సన్మానించారు. ఇందులో నిజామాబాద్ జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు చౌకే లింగం, ప్రధాన కార్యదర్శి మండలంలోని కేశ్‌పల్లి సర్పంచ్ మైదం మహేశ్వర్‌ను కెవి రమణ చారి సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సంచులింగన్న, కోశాధికారి మేకల నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . జూలూరి గౌరీ శంకర్ సారెపల్లి కొండలరావు, భాషా సాంస్కృతిక శాఖ డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు.

చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అశోక్‌కు సన్మానం


అశోక్‌ను సన్మానిస్తున్న చేయూత ఫౌండేషన్‌వారు

నవతెలంగాణ-వేల్పూర్

మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో వేల్పూర్ చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటేష్, మల్లి కార్జున్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 21కే.ఎం మారథాన్ పరుగుపందెంలో మొదటిస్థానం లక్ష్యాన్ని చేరుకొని విజయాన్ని సాధించిన వేల్పూర్ వాసి గుగ్గిళం అశోకును సన్మానం చేసి మెమొంటోను బహుకరించారు. అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రావు, సభ్యులు సురేష్, శ్రీనివాస్, మహిపాల్, కార్తీక్, భరత్, మురళి,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రథం నిలిపే స్థలానికి భూమిపూజ

నవతెలంగాణ-వేల్పూర్

వేల్పూర్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రథం నిలిపేందుకు గురువారం బస్టాండ్ దగ్గర గల స్థలంలో భూమి పూజ కార్యక్రమం వాసు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్‌గా డా.మధుశేఖర్ బాధ్యతలు స్వీకరణ

హాజరై శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, జిల్లా వైద్యులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-విలేకరులు

వేల్పూర్:ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్‌గా డాక్టర్ మధు శేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరై డా. మధు శేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ... వైద్యరంగంలో విశేష అనుభవం కలిగిన డా. మధు శేఖర్‌ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు అత్యంత ఆప్తుడైన డాక్టర్ మధు శేఖర్‌కి ప్రతిష్టాత్మక పదవి రావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చైర్మన్ గా ఉంటున్న ఇన్స్టిట్యూట్ ని కార్పొరేషన్ గా మార్చి తొలి చైర్మన్ గా డాక్టర్ మధుశేఖర్ ని సీఎం కేసిఆర్ నియమించడం జరిగిందన్నారు. వారు చేపట్టిన పదవికి తనదైన శైలి పనితీరుతో సరికొత్త వన్నె తేవాలని సూచించారు. సీఎం కేసిఆర్ కి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. చైర్‌పర్సన్‌తో సహా మొత్తం 13 మందితో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సంస్థ కార్యకలాపాలు నిర్వహించనుంది. ఈ బోర్డులో హెల్త్ సెక్రటరీ వైస్ చైర్మన్‌గా, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, నిమ్స్ డైరెక్టర్ ఫైనాన్స్ సెక్రటరీ, తదితరులు సభ్యులుగా ఉంటారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది కోసం శిక్షణ ఇచ్చే ఉన్నత స్థాయి సంస్థ ఇది. ప్రత్యేక ప్రజారోగ్యం, వైద్య రంగంలో వివిధ అధ్యయనాలను చేపట్టేందుకు పరిశోధనా సంస్థగా పనిచేయనుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మహిళా సాధికారత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆకుల లలిత, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి,నిజామాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ విఠల్ రావు,గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎంబి రాజేశ్వర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : ప్రమాణ స్వీకారంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆర్మూర్ నియోజకవర్గ వ్యక్తికి మరో ఉన్నతమైన స్థానం ఇచ్చినందుకు జీవన్‌రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పట్టణానికి చెందిన ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు కోటపాటి నరసింహ నాయుడు వైద్యులు మధు శేఖర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

ఏర్గట్ల:డాక్టర్ మధు శేఖర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తొర్తి గ్రామస్థులు వెళ్ళి ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ నాయుడు అశోక్, తాహెర్,అడ్వల గంగ నర్సయ్య, కుండ చక్రి, గంధం వెంకన్న, సట్ల లక్ష్మణ్, మునిగే పెద్ద లింబన్న, మాదం నర్సయ్య, పాల్గొన్నారు.

ఆర్మూర్ :డాక్టర్ మధుశేఖర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై పలువురు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణానికి చెందిన ఆశ హాస్పిటల్ వైద్యులు శేఖర్ రెడ్డి, డాక్టర్ పి. లింగారడ్డి, డాక్టర్ సుమంత్ కుమార్, వెంకటరమణ, శ్రావణ్ రెడ్డి తదితరులు అభినందించారు.

జక్రాన్‌పల్లి:మధు శేఖర్‌కి మండలంలోని నల్లగుట్ట తండా సర్పంచ్ మోహన్, మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


ఏర్గట్ల : మధుశేఖర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తొర్తి గ్రామస్తులు


జక్రాన్‌పల్లి : శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్, మాజీ ఎంపీపీ


వేల్పూర్ : మంత్రుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తున్న డాక్టర్ మధుశేఖర్


ఆర్మూర్ : డాక్టర్ మధుశేఖర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పట్టణ వైద్యులు

అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-వర్ని(మోస్రా)
మండలంలోని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పిట్ల శ్రీరాములు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చింతకుంట అనాథా వద్ధాశ్రమంలో వద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మోస్రాలో హరితహారం మొక్కలను నాటారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంత్‌రెడ్డి, పలు గ్రామాల పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన సర్పంచులు



నవతెలంగాణ-భిక్కనూర్
మండలంలోని సిద్ధ రామేశ్వరనగర్ సర్పంచ్ జనగామ శ్రీనివాస్ అనారోగ్యంతో చికిత్స చేయించుకోవడంతో విషయం తెలుసుకున్న మండల సర్పంచులు గురువారం సర్పంచ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని సర్పంచులు సూచించారు. కార్యక్రమంలో మండల సర్పంచులు వేణు, మధుమోహన్‌రెడ్డి, నరసింహులు యాదవ్, మనోహర రమేష్, స్వామి, రాములు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రక్షా బంధం

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



రాఖీ వేడుకల్లో చిన్నారులు



మద్నూర్‌లో..

నవతెలంగాణ-విలేకరుల బృందం
ఉమ్మడి జిల్లాలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్కతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను గురువారం ఉత్సవంగా జరుపుకొన్నారు. ఆడపడుచులు పుట్టింటికి వెళ్లి.. తమ సోదరులకు ప్రేమతో, కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. దీనికి ప్రతిగా సోదరులు నూతన వస్త్రాలు, బహుమతులను కానుకగా అందజేశారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం
ఉమ్మడి జిల్లాలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్కతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను గురువారం ఉత్సవంగా జరుపుకొన్నారు. ఆడపడుచులు పుట్టింటికి వెళ్లి.. తమ సోదరులకు ప్రేమతో, కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. దీనికి ప్రతిగా సోదరులు నూతన వస్త్రాలు, బహుమతులను కానుకగా అందజేశారు.



ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న సోదరి



జుక్కల్‌లో..



భిక్కనూర్ :ప్రభుత్వ విప్‌కు రాఖీ కడుతున్న దృశ్యం

ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన సోదరి..

ఎల్లారెడ్డి: రాఖీ పౌర్ణమి శుభ సందర్భంగా ఎల్లారెడ్డి శాసన సభ్యులు జాజాల సురేందర్ సావిత్రి రాఖీ కట్టి, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వారి సోదరికి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.

మద్నూర్ :జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్, బిచ్కుంద, జుక్కల్, డోంగ్లి, పిట్లం, నిజాంసాగర్, పెద్దకొడప్‌గల్ మండలాలకు చెందిన బీజేపీ నాయకులకు రక్షాబంధన్ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార నాయకులకు రాఖీలు కట్టి హారతి దీవెనలు ఇచ్చారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. రాఖీ కట్టిన అరుణతారకు నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులంతా మేమంతా మీకు రక్షణగా ఉంటామని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలో పరిధిలోని అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు..

భిక్కనూర్ : ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రాఖీ పండుగ సందర్భంగా సోదరీమణులు బాలలక్ష్మమ్మ, సుగుణమ్మ విమలమ్మ, ప్రమీలమ్మ రఘునమ్మ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లకు ప్రత్యేకంగా నిలిచే పండగ రక్షాబంధన్ అని.. ప్రతి ఒక్కరూ సంతోషంతో పండుగ జరుపుకోవాలని, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

బోధన్ :అన్నచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీపూర్ణిమ రక్షాబంధన్ పండుగను బోధన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వారి సోదరులకు రాఖీలు కట్టడానికి ఉదయమే ఆయా గ్రామాలకు బయలుదేరి వెళ్లారు. విద్యార్థులు హాస్టల్లో ఉండడంతో వారి సోదరీలు హాస్టళ్ల వద్దకు చేరుకొని రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. గురుకుల హాస్టళ్లకు సెలవు లేకపోవడంతో వారి సోదరులకు రాఖీలు కట్టడానికి మహిళలు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. అందాపూర్ కస్తూర్బాగాంధీ పాఠశాల వద్ద యువకులు వారి సోదరీమణులచే రాఖీలు కట్టడానికి హాస్టల్ వద్దకు చేరుకున్నారు. పలువురు విద్యార్థులు కేజీబీవీ ప్రిన్సిపాల్ హిమబిందుకు రాఖీలు కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎస్ఎఫ్ఐ, బీవీఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పండుగను నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులు రాఖీలు కట్టుకొని సోదర భావాన్ని వ్యక్తం చేశారు. ఆర్య సమాజంలో, స్థానిక హనుమాన్ మందిర్‌లో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోదరులకు రాఖీలు కట్టడానికి మహిళలు దూర ప్రాంతాల నుంచి సైతం తరలిరావడం పలుచోట్ల కనిపించింది.



బోధన్

ఆప్యాయతకు ప్రతీక.. రక్షాబంధన్..

పిట్లం : అన్నా చెల్లెళ్ల ప్రేమకు, అక్కా తమ్ముళ్ల ఆప్యాయతకు రక్షాబంధన్ ప్రతీక, రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా తమ్ముళ్లు చేసే పనిలో విజయం సాధించి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించే పండగే రాఖీ పౌర్ణమియని పలువురు కొనియాడారు. కుల మతాలకు అతీతంగా అన్నా, తమ్ముడు వరుసైన వారికి రాఖీ కట్టి ఆశీర్వ దించి, మిఠాయిలతో రాఖీ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.



పిట్లం

రామారెడ్డి : సోదరి, సోదరుల అనుబంధాన్ని తెలియజేసే రక్షాబంధన్ వేడుకలను మండలంలో కులమతాలకు అతీతంగా నిర్వహించారు. రాఖీల దుకాణాలు, స్వీట్ హోంలు రద్దీగా కనిపించాయి.

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్క చెల్లెలు వారి అన్నదమ్ములకు రాఖీలు కట్టారు. అనంతరం మిఠాయిలు తినిపించి అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదాన్ని అన్నదమ్ములు తీసుకున్నారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సాహంగా

రెంజల్ : మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ములకు సోదరులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాల్లో మహిళల సందడి..

సదాశివనగర్ :మండలంలోని ప్రతి గ్రామంలో రాఖీ పండగ సందర్భంగా మహిళ సందడి కనిపించింది. పద్మాజివాడి చౌరస్తాలో బస్సుల కోసం మహిళలు వేచి ఉన్నారు. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు వివిధ గ్రామాలకు వెళ్లేందుకు బస్సుల కోసం వేచి చూశారు.

మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ
దేశ భవిష్యత్తుకు కీలకమైన యువతను, విద్యార్థులను నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన గురువారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ యాదిరెడ్డి మాట్లాడుతూ, సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటుపడి వాటికి బానిసలుగా మారిన వారు వ్యక్తిగతంగా, కుటుంబపరంగా నష్టపోవడమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకారిగా తయారవుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు కూడా అవగాహనా కలిపిస్తే, పిల్లలు మాదకద్రవ్యాలు సేవించడం వంటి వ్యసనాల జోలికి వెళ్లకుండా కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాలు వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా, పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. అదనపు డీసీపీ జయరాం మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. అయినప్పటికీ జిల్లాలో మత్తు పదార్థాలు వినియోగం ఒకింత ఆందోళన కలిగించే స్థాయిలోనే కొనసాగుతోందని అన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో జిల్లాలో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల రవాణా, వినియోగానికి సంబంధించి 254 కేసులు నమోదయ్యాయని, అంతే సంఖ్యలో విక్రేతలు, రవాణాదారులు అరెస్ట్ చేయడం జరిగిందని వివరించారు. వీటిలో ఎక్కువగా జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డ కేసులు ఉన్నాయని అన్నారు. ఆంధ్ర ప్రాంతం నుండి గంజాయి ఎక్కువగా జిల్లాకు చేరుతున్నట్లు తెలుస్తోందని, ఈ మేరకు జిల్లా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఎక్సయిజ్ తదితర శాఖలకు తమ పోలీసు శాఖ ద్వారా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సుదర్శన్, డీ.ఈ.ఓ దుర్గాప్రసాద్, డీ.ఐ.ఈ.ఓ రఘురాజ్, వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రషీద్, అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూజలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కండేయ పూజలు నిర్వహించారు. యజ్ఞోపవీతం పద్మశాలి కుల బంధువులు అందరూ వేసుకున్నారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీపతి శేఖర్, రాజేశ్వర్, రాజేందర్ గంగాధర్ భూపతి చరణ్ ప్రసాద్ శ్రీకాంత్ రాందేవ్ స్వామి ఎక్స్ సర్పంచ్ భూమిక కుల బంధువులు పాల్గొన్నారు



పూజల్లో పాల్గొన్న పద్మశాలీలు

అన్నాబాహుసాటే అందరికీ ఆదర్శం



జెండావిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మద్నూర్
అన్నాబాహుసాటే అందరికీ ఆదర్శమని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని దళిత యువ నాయకుడు మీరేవార్ సాయిలు అన్నారు. గురువారం మండలంలోని లచ్చన్ గ్రామంలో అన్నాబాహుసాఠే 103వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఎగురవేసి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అన్నా బాహు సాఠే చేసిన సేలు మరువలేనివని దళిత యువ నాయకుడు మీరేవార్ సాయిలు అన్నారు. ప్రతి ఒక్క యువకుడు అన్నాబాహు సాటేను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అన్నాబాహుసాఠే కవితలు, పుస్తకాలు రచించారని తెలిపారు. గ్రామ గ్రామాన అంబేద్కర్, అన్న బాహు సాఠే విగ్రహాలను పెట్టడం ద్వారా వారి అడుగు జాడల్లో నేటి యువత పయనించాలని సూచికగా విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ రాజ్యంగం ద్వారా దేశం ఎంతో అభివద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మీరేవార్ లలేష్, సాయిలు, ఆకాష్, బలిరా, మధు, అజిత్ పాల్గొన్నారు.

మాయలోళ్లు వస్తున్నరు.. ఆదమరిస్తే గోస తప్పదు

- నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన
- మరెంతో చేసేది ఉంది

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ధర్పల్లి
రానున్న ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేసేందుకు మాయలోళ్ళు వస్తున్నారు. జాగ్రత ఆదమరిస్తే మనకు మునుపటిలా గోస తప్పదని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ముచ్చటగా మూడవ సారి టికెట్ తీసుకొని మొట్ట మొదటిగా దర్పల్లి మండలానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా సన్మానం పలికారు. మద్దుల్ ప్రాంతంలోని లక్ష్మీ నరసింహ ఆలయాలో పూజలు చేసి అక్కడినుండి భారీగా బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, పోడు భూముల పట్టాలు, ఇండ్ల స్థలాల పట్టాలు, సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు, మండలంలోని ఆయా కుల సంఘం భవనాలకు ప్రొసీడింగ్ కపిలను అందించారు. అనంతరము అయన మాట్లాడుతూ.తనకు రెండు సార్లు గెలుపుంచిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు మూడవ సారి టికెట్ ఇచ్చిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనకు టికెట్టు ఇచ్చారంటే కేసీఆర్ కు మీపై చాలా నమ్మకంతో ఉన్నారని, మిమ్మల్ని నమ్మిన కేసీఆర్‌కు సర్కారు అందించాలకు ప్రజలకు కోరారు. వారంలో మండల కేంద్రములోని పీహెచ్సి సెంటర్‌ను వంద పడకల ఆసుపత్రిగా అవతరించనుందని, త్వరలో రాష్ట్ర మంత్రి హరీష్ రావ్ శంకుస్థాపన చేయనున్నామని అన్నారు. మరో రెండు రోజుల్లో ఆసుపత్రికి నూతనగా 108 అంబులెన్స్ వాహనం రానున్నదని అన్నారు. కార్యక్రమంలో రేకులపల్లి లోని నిరుపేదలకు ఇండ్ల పట్టాలు అందించారు. అలాగే మర్యా తండా గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించారు. హొన్నాజీపేట గ్రామములోని పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలను అందించారు. 120 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. అలాగే గృహ లక్ష్మి పథకంలో నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజురు అయ్యాయని, అందరికి నిధులు అందిస్తామని, ఎవ్వరు బాధపడవద్దని అన్నారు. త్వరలో రామడుగు, ధర్పల్లి చెరువుల్లో బోటింగ్ సౌకర్యం కల్పించానున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ధర్పల్లి మున్సిపాలిటీగా అవతరించబోతుందని అన్నారు. ప్రజలు మళ్ళీ ఆశీర్వదించి తనకు భారీ మెజారిటీతో గెలిపించుకొని మరింత అభివృద్ధిని సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి,వైస్ ఎంపీపీ నవీన్, ఆర్డీఓ, తహసీల్దార్ మాలతీ, ఎంపిడిఓ లక్ష్మణ్, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్,గ్రామ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, సొసైటీ చేర్మెన్లు మల్లికార్జున్, రాజేందర్, రాజేందర్ రెడ్డిలు, సర్పంచులు భగవాన్ రెడ్డి, శేఖర్, రమేష్, రాజేందర్, రాజేష్, శంకర్, శర్మన్, వెంకటేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే 11 నుండి సమ్మెకు

- సిఐటియు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్
అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని యెడల ఈనెల 11 నుండి సమ్మెకు సిద్ధమని సిఐటియు సమ్మె నోటీసులు కలెక్టరేట్ కార్యాలయంలో అందజేశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అనేక రోజులుగా అధికారులకు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చి దశల వారి ఆందోళనలు నిర్వహించినప్పటికీ సమస్యలను సానుకూలంగా పరిష్కారం చేయకపోవడంతో సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఐసిడిఎస్ పీడీకి, కలెక్టర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ రమేష్ బాబు ప్రధాన కార్యదర్శి పి. స్వర్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు 40 సంవత్సరాలకుపైగా ఐసిడిఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. కనీస వేతనం, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు ఏవి రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదని తెలిపారు. అనేకసార్లు దశలవారీగా ఆందోళనలు నిర్వహించామని, ఫలితంగా ఆగస్టు 18న అంగన్వాడి సంఘాలతో, ఐసిడిఎస్ కమిషనర్ రాష్ట్ర మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ జాయింట్ సమావేశం నిర్వహించి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపైన కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు. ఆగస్టు 25న హామీలకు భిన్నంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను, పెన్షన్ సదుపాయాన్ని ప్రకటించటం రిటైర్మెంట్ కాలాన్ని 65 సంవత్సరాలకు పెంచటం మూలంగా వేతనాల పెంపు గాని ఇతర సమస్యలను ప్రస్తావించకుండా ప్రకటించటాన్ని అంగన్వాడీ ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. ఒకవైపు తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చారని, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లిస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్వాడీ వర్కర్ పేరును టీచరుగా మార్చినప్పటికీ వేతనాలు ఇతర సౌకర్యాలు ఏవి టీచర్లతో సమానంగా ఇవ్వటం లేదని తెలిపారు. అందువల్ల అంగన్వాడి ఉద్యోగులను ఇప్పటికైనా పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను టీచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలని అన్నారు. వేతనంలో సగం పెన్షన్ కల్పించాలని, రిటైర్మెంట్ 60 సంవత్సరాలుగా వయసు నిర్ణయించాలని తదితర డిమాండ్ల పరిష్కారం చేయాలని అన్నారు. లేకుంటే సమ్మెలోకి అంగన్వాడీ టీచర్లు ఆయాలు వెళ్ళవలసి వస్తుందని వారు తెలిపారు. ఇప్పటికే గత రెండు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు జ్యోతి, వాణి, ఎలిజిబెత్ రాణి, రుక్సానా, యమున, అనంతలక్ష్మి, విక్టోరియా, లలిత, నాయకులు పాల్గొన్నారు.



సమ్మెనోటీసు అందజేస్తున్న దృశ్యం

కుర్మ సంఘ భవనానికి రూ.10 లక్షలు మంజూరు

నవతెలంగాణ-మోపాల్

కుర్మసంఘ భవనానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తన నిధులనుంచి రూ.10లక్షలు మంజూరుచేశారు. మండల కేంద్రానికి చెందిన కుర్మ కమ్యూనిటీ సోదరులు తమ సొంత స్థలంలో భవన నిర్మాణం చేసుకుంటామని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి కోరగా ఈ మేరకు ఆయన నిధులను కేటాయిస్తూ ప్రొసీడింగ్ ఆర్డర్స్ పత్రాలను కుల సంఘ సభ్యులకు గురువారం పంపిణీ చేశారు.


ప్రొసిడింగ్ ఆర్డర్స్ పత్రాలను అందజేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

వెంకటేశ్వర ఆలయంలో యజ్ఞోపవీత ధారణ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జండగల్లి వెంకటేశ్వర ఆలయంలో గురువారం శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా నావనాథ పుర బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వేదపండితుడు జండా మనోహర్ శర్మ నిర్వహణ లో బ్రాహ్మణ సభ్యులు నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు అనిల్ రావు, కార్యదర్శి మధు సూదన్ రావు, విఠల్ రావు, ఇనాందర్, పుష్కర్ రావు, జండా మధుకర్ శర్మ, రాజేశ్వర్ రావు ఇనాందర్, నంబీ శ్రీనివాస్, సంజీవ్ పంతులు . ప్రకాష్ జోషి, నగేష్ శర్మ, బ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


యజ్ఞోపవీతం ధరిస్తున్న బ్రాహ్మణులు

ఉద్యోగుల పాలిట శాపం.. సీపీఎస్

- నేడు సీపీఎస్ వ్యతిరేక దినోత్సవం
- యూఎస్‌పిసి ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-ఆర్మూర్

సీపీఎస్ వద్దు.. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్తఓ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. సెప్టెంబర్ 1 న సత్యాగ్రహ దీక్ష ద్వారా నిరసన సైతం తెలిపారు. ఈ నేపథ్యంలో సీపీఎస్ అంటే ఏమిటి ఉద్యోగులు ఎందుకు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారో తెలుసుకుందాం.

పాత పెన్షన్ విధానం...

పాత పెన్షన్ విధానంలో ఉద్యోగ విరమణకు ముందు తీసుకునే వేతనాన్ని పరిగణలోకి తీసుకొని జీవితాంతం పెన్షన్ చెల్లిస్తారు. పెన్షన్ దారుడు మరణిస్తే ఆయనపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు పెన్షన్ చెల్లించే అవకాశం పాత విధానంలో ఉంది.ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగికి గరిష్టంగా 12 లక్షల రూపాయల వరకు గ్రాడ్యుటి చెల్లిస్తారు. సీపీఎస్ విధానంలో గ్రాడ్యుటి వర్తించదు. పాత పెన్షన్ విధానంలో ఉన్న ఉద్యోగులకు గృహ నిర్మాణం, వైద్య ఖర్చులు, పిల్లల చదువులకు పిఎఫ్ ఖాతా నుంచి కొంత తీసుకునే అవకాశం ఉంది. ఈ విధానంతో ఆర్థికంగా భారమని భావించిన కేంద్ర ప్రభుత్వం దానికి స్వస్తి పలికి 2004 సెప్టెంబర్ ఒకటి నుంచి సిపిఎస్‌ను తెరపైకి తెచ్చింది. ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

సీపీఎస్ వ్యతిరేకతకు కారణం...

సీపీఎస్ విధానంలో ఉద్యోగుల జీతం నుంచి ప్రతినెల 10 శాతం కోత విధించి మళ్లీ అంతే మొత్తాన్ని ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాండ్ సమకూర్చి ఏడాది చివరలో ఉద్యోగుల సీపీఎస్ ఖాతాల్లో జమ చేస్తుంది. ఇలా జమ అయిన మొత్తం పెన్షన్ రూపంలో ఉద్యోగులకు చెల్లిస్తారు. కానీ సిపిఎస్ విధానంలో ఉద్యోగి సర్వీస్‌లో చేరగానే ఆయనకు పర్మినెంట్ అకౌంట్ నెంబర్ కేటాయిస్తారు. ఇది ఉద్యోగులకు ఇబ్బందిగా మారుతుంది. అంతేకాకుండా తమ వేతనంలో కోత విధించిన 10 శాతం డబ్బులు తమ ఖాతాల్లో జామ అవుతున్నాయా.. లేదా అనే విషయమై సమాచారం అందడం లేదు. దీంతో ఉద్యోగులు సిపిఎస్ విధానంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ప్రతి సంవత్సరం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.


ధర్నా చేస్తున్న ఉద్యోగులు (ఫైల్)

2017 సంవత్సరం నుండి....

2017 సంవత్సరం నుండి పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అంటూ నిరసన కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాలోనూ ఉధృతం చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్ ఎదుట టిఎన్‌జిఓఎస్ ఉద్యోగ జేఏసీ నాయకులు నల్ల బ్యాడ్జీలతో ధర్నా సైతం నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలు సైతం చేపట్టినారు నూతన పెన్షన్ విధానంపై త్రిపుర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు వ్యతిరేకించడంతో ఈ రెండు రాష్ట్రాలకు కేంద్రం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుందని వారు నిరసన సైతం వెలిబుచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎస్‌కు వ్యతిరేకిస్తూ చేపట్టిన ధర్మదీక్ష కార్యక్రమంలో మృతి చెందిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలు తమ బాధను వెల్లడిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. మండలంలోని బసవన్నపల్లిలో సీపీఎస్ ఉపాధ్యాయునిగా చేసిన శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే జిల్లా కేంద్రంకు చెందిన కానిస్టేబుల్ లింగం ఉపాధ్యాయులు భావన, శంకరు చనిపోగా వీరి కుటుంబ సభ్యులు సమావేశానికి వచ్చి పరిస్థితిని వివరించడంతో అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది సిపిఎస్‌ను రద్దు చేసే వరకు ప్రతి ఉద్యోగి పోరాటం చేస్తామంటున్నారు.ఎన్నికల కోలాహలం దగ్గర పడుతుండడంతో తెలంగాణ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే

నేడు యూఎస్‌పిసి ఆధ్వర్యంలో ధర్నా

సెప్టెంబర్ 1న నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలయ్య, ఆర్ రాజన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యుఎస్‌పిసి భాగస్వామ్య సంఘాలు పెండింగ్ సమస్యలు, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పీఆర్‌సి కమిటీని వెంటనే వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, అన్ని విభాగాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యోగుల భవిష్యత్తు అంధకారం..

సీపీఎస్ విధానంతో ఉద్యోగుల భవిష్యత్తు అందాకారంగా మారుతుంది.. గత కొన్ని ఏళ్లుగా సిపిఎస్ ను రద్దు చేయాలని నిరసనలు చేస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదు. పాత పెన్షన్ విధానం అమలు చేస్తే సరైన న్యాయం చేసినట్లు అవుతుంది.



ఆర్ రాజన్న,, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మూర్..

సిపిఎస్ తో ఎంతో నష్టం....

సిపిఎస్ విధానంతో ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కలుగుతుంది. ఉపాధ్యాయులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి నిరసనలు చేస్తుంటే ప్రభుత్వాలు స్పందించడం లేదు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.



రవీందర్ గౌడ్ ,ఉపాధ్యాయుడు, పచ్చల నడుకుడ.

కల్వర్టు నిర్మాణానికి రెండు లక్షల50వేల ప్రొసీడింగ్ అందజేత


ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పిప్రి గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద కల్వర్టు నిర్మాణానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి 2 లక్షల 50 వేల రూపాయల నిధులను మంజూరు చేశారు. ప్రొసిడింగ్ కాపీని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నరసయ్య, పిప్రి సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ అరిగెల సరితా స్వామి గౌడ సంఘం సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భీమర్తి రాజేశ్వర్, వీడిసి అధ్యక్షుడు అరిగెల జనార్దన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఫాహీముద్దీన్‌కు పిహెచ్‌డి ప్రధానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి


ఫాహీముద్దీన్‌కు పిహెచ్‌డి ప్రధానం

తెలంగాణ యూనివర్సిటీలో ఉర్దూ విభాగానికి చెందిన ఫహీముద్దీన్ కు పిహెచ్‌డీ పట్టాను గురువారం ప్రదానం చేశారు.ఉర్దూ విభాగ పూర్వపు పీఠాధిపతి ప్రొఫెసర్ అత్తర్ సుల్తానా ఆధ్వర్యంలో " తెలంగాణ ఉర్దూ జర్నలిజంలో భవిష్యత్ అవసరాలు " అనే అంశంపై ఫహీముద్దీన్ సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు.ఈ సిద్ధాంత గ్రంథంలో ఉర్దూ మీడియా భవిష్యత్తు అవసరాలను సమగ్రంగా చర్చించారు. జర్నలిజం అంతా ఎల్లో జర్నలిజంగా అవతారమె త్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజంలో మెలకువలు తెలిసిన జర్నలిస్టులుగా కొనసాగాలని, కనీసం జర్నలిజంలో డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసినట్లయితే, జర్నలిజం విలువలను ముందుకు తీసుకు పోతారని తెలిపారు. పాతకాలం మాదిరిగా కాకుండా సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులను అనుసరించి వస్తున్న అప్డేటెడ్ యాప్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ పీహెచ్డీ వైవాకి ఎక్స్టర్నల్ ఎగ్జామినల్ గా (కర్ణాటక లోని గుల్బర్గా యూనివర్సిటీ)కి చెందిన ప్రొఫెసర్ హస్మత్ అలీ హాజరై పరిశోధకున్ని జర్నలిజంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉర్దూ మీడియాలో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి సంతప్తి చెందారు. తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్.ఎం యాదగిరి మాట్లాడుతూ.. నాణ్యమైన పరిశోధన జరిపిన పహీముద్దీన్ కు పిహెచ డి డాక్టరేట్ పొందడం అభినందనీ యమని పేర్కొన్నారు. ఫహీముద్దీన్ కు పరీక్ష లు నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ పీహెచ్డీ పట్టాను అధికారికంగా ప్రకటించారు. డీన్ ఫ్యాకల్టీ అఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్. కనకయ్య ఫహిముద్దీన్‌కు పిహెచ్‌డి పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ వైవా కార్యక్రమంను బిఒ ఎస్ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖవి , సమన్వయం చేయగా , ఉర్దూ విభాగాధిపతి డా"గుల్ ఈ రానా అధ్యక్షత వహించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మూసా ఖురేషి తదితర పరిశోధక విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జమీల్, డాక్టర్ నాగరాజు, అతీక్ సుల్తాన్ గోరి, డాక్టర్ నందిని పి ఆర్వో డాక్టర్ ఏ పున్నయ్యతోపాటు నిజామాబాద్ ఉర్దూజర్నలిస్టులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఒక మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి దాడి చేసిన హజారి విఠోబా అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. పట్టణంలోని పెర్కిట్ లో నివసించే ఉప్లూర్ గ్రామానికి చెందిన హజారి విఠోబా అనే వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించి దాడి చేసి కొట్టాడని, చంపుతానని బెదిరిస్తున్నట్లు ఈనెల 28న ఆర్మూర్ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. గతంలో సైతం విఠోబా తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే బెదిరించి మందలించడం జరిగిందన్నారు. దీన్ని మనసులో పెట్టుకొని కక్ష సాధించడానికి పథకం ప్రకారం పాత బస్టాండ్ సమీపంలో తనపై దాడి చేసి కొట్టి అసభ్యకరంగా ప్రవర్తించాడని చెప్పారు. చంపుతానని బెదిరించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై అశోక్ విచారణ జరిపి విఠోబాపై ఐపిసి సెక్షన్ 354, 324, 506 ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విద్య మందిర్ ఆశ్రమంలో విద్యార్థులకు పులిహోర, సిర పంపిణీ


విద్యార్థులకు పులిహోర, సిరను అందిస్తున్న పట్వారి గోపి కృష్ణ

నవతెలంగాణ బాల్కొండ

కిసాన్ నగర్ లోని నచికేత అవాస విద్య మందిర్ ఆశ్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అధ్యక్షుడు పట్వారి గోపి కృష్ణ అధ్యక్షతన పిల్లలకు పులిహోర, సిర వడ్డించారు. వారితో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం నోట్ బుక్స్,పెన్నులు, స్టేషనరీ వస్తువులు అందజేశారు. సభ్యులు చరణ్ రెడ్డి 50 కిలోల బియ్యం ఆశ్రమానికి అందించారు. విద్యార్థులచే రాఖీలు కట్టించారు. జీవన విధానంలో సేవా దృక్పథం అలవర్చుకోవాలని క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రాజెక్ట్ చైర్మన్ పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ,సభ్యులు చరణ్ రెడ్డి, శశిధర్, పట్వారి జైత్ర, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

రాఖీలు కట్టిన ఏఎన్ఎంలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఏఐటీయుసీ ఆధ్వర్యంలో రెండవ, ఈసీ ఏఎన్ఎంలు 16వ రోజు సమ్మెలో భాగంగా నూతన కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఓ, డీఈఓ, సిబ్బందికి ఏఐటీయూసీ నాయకత్వానికి రాఖీలు కడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య యూనియన్ నాయకులు సంధ్యారాణి, భాగ్యమలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచు లైన ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసి నోటిఫికేషన్ రద్దుచేసి తన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కోరారు. జిల్లా అధికారులు తమకు సహకరించాలని ప్రభుత్వాన్ని ఒప్పించి తమ రెగ్యులరైజేషన్ చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు టీ .చక్రపాణి నాయకులు మంజుల, కళావతి, భాగ్యలక్ష్మి, సుజాత, విట్టా బాయ్, రమాదేవి, రాణి, సరస్వతి, సావిత్రి, శశికళ, వనజ, తదితరులు పాల్గొన్నారు.


రాఖీలు కడుతున్న ఏఎన్ఎంలు

రాఖీ కడుతూ ఏఎన్ఎంల నిరసన

- నోటిఫికేషన్ రద్దుచేసి, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు రక్షాబంధన్ సందర్భంగా గురువారం రోడ్డుపై వచ్చే పోయే వారికి రాఖీ కడుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన 24 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మినెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలలో అన్ని రకాల పనులు చేయిస్తూ కేసీఆర్ కిట్టు, ఐహెచ్‌ఐపి, డబ్లుహెచ్‌సి, 32 రికార్డులను ఆన్లైన్ చేస్తూ 24 గంటల పని చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన గ్రామస్థాయిలో అనేక ఇబ్బందులను ఓర్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తెస్తూ కరోనా కష్టకాలంలో కూడా రెండు సంవత్సరాలు కష్టపడి ప్రాణాలకు తెగించి పనిచేసిన ప్రభుత్వం గుర్తించకపోవడం దుర్మార్గమని ఆమె అన్నారు. వారి శ్రమను గుర్తించకుండా పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడం గ్రామాల్లో వ్యాక్సినేషన్, ఎన్‌సిడి, పిఎన్సిల విసిట్, టిబి కేసులు, లెప్రసీ ప్రతి నెల 100శాతం కావాలని పైఅధికారులు ఏఎన్ఎం పై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. తక్షణమే ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుష్ప, కవిత, సావిత్రి, విజయ, ప్రమీల, లక్ష్మీ, గంగామణి, రాణి తదితరులు పాల్గొన్నారు.


రాఖీలు కడుతున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు

ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు

- ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని, సంక్షేమంలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయమే తెలంగాణ రాష్ట్ర సర్కార్ ధ్యేయమని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. గురువారం ఇందల్‌వాయి మండలంలోని అన్సాన్‌పల్లి ముదిరాజ్ సంఘానికి రూ.5 లక్షలు, మందుల సంఘానికి రూ.3 లక్షల రూపాయలు, ముస్లిం కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు, కబ్రాస్తాన్ కాంపౌండ్ వాల్‌కు రూ.5 లక్షలు, విలువగల ప్రొసీడింగ్ పత్రాలను కుల సంఘ సభ్యులకు ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాల వారికి ప్రభుత్వ సమన్యాయం చేస్తుందన్నారు. సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సమన్యాయం చేస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి వివిధ కుల సంఘాలకు రూ.16 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, తోపాటు వివిధ కుల సంఘాలకు రూ.16 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన వెల్లడించారు. తన ఎంపీ లాండ్స్ నిధుల నుండి, వారి తండ్రి నిధులు మొత్తం కలిపి ఐదు సంవత్సరాలకు 50 కోట్ల నిధులు, ఏ గ్రామానికి ఇచ్చారో ప్రజలు అడగాలని సూచించారు. ఎంపీ నిధులను కాంట్రాక్ట్ వరంగా కమిషన్లకు అమ్ముకుంటూ కాలమెళ్లదీస్తున్న ఎంపీకి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామాలకు వస్తూ దొంగ హామీలు ఇస్తున్నారని, అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు గమనించాలని వారు వేస్తే తమ గ్రామాలకు ఏం చేశారని ప్రతిపక్ష నాయకులను నిలదీయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు తటిపాముల శ్రీనివాస్ గుప్తా, ఉప సర్పంచ్ రాజేశ్వర్, ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రఘునథన్ రాము, టిఆర్ఎస్ గ్రామ శాఖ సంతోష్, గంగాధర్, రాజేందర్, లింగం, సాయిలు, అశ్రాఫ్, మహమ్మదుల్లా, అజిత్, ఇస్మాయిల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.


ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

పద్మశాలీ సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యదర్శిగా అడేపు రవీందర్, అధ్యక్షుడిగా చిలివేలి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా తమ్మే కపిల్ కుమార్, కోశాధికారిగా జిందం రాజు ఎన్నికయ్యారు. అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కండేయ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమములో బాల్కొండ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మానేటి నాగభూషణం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


నూతన కార్యవర్గ సభ్యులు

దివ్యాంగుల పునరావాస కేంద్రంలో రాఖీపండగ


రాఖీపండగ జరుపుకుంటున్న దివ్యాంగులు

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న మానసిక వికలాంగుల పాఠశాలలో రాఖీ పండుగ జరుపుకోవడం జరిగిందని వికలాంగుల సిసి శ్రీరామ్ తెలిపారు.వికలాంగులకు, బుద్ధి మాంద్యం విద్యార్థులకు, మానసిక వికలాంగులకు రాఖీలు కట్టి స్వీట్ తినిపించి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పునరావాస కేంద్రం సిసి, క్లస్టర్ సిసి రాములు, సిఆర్‌పి దివ్యాంగులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని నిజామాబాద్ రూరల్ మండల కేంద్రంలోని సారంగాపూర్ గ్రామంలో పలువురు బీఆర్ఎస్, బిజెపి నాయకులు దాదాపుగా 50 మంది అరికెల నర్సారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ తెచ్చి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆదేవిధంగా గడపగడపకి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ తెచ్చే సంక్షేమ పథకాలు వివరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | సెప్టెంబర్ 01, 2023 | www.navatelangana.com

మొబైల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-ఏర్గట్ల

సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో పోయిన మొబైల్ ఫోన్ వెతికి పట్టుకొని బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై మచ్చేంధర్ రెడ్డి గురువారం తెలిపారు. తొర్తి గ్రామానికి చెందిన సల్ల చిన్న రాజేశ్వర్ కొన్ని రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ పోయిందని ఎస్సై మచ్చేంధర్ రెడ్డికి ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పట్టుకున్నారు. కానిస్టేబుళ్ళు భాస్కర్,రాము పాల్గొన్నారు.



ఫోన్ అందజేస్తున్న దృశ్యం

ద్విచక్ర వాహనం వేలంపాట

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాన్ని (హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్)ను వేలంపాట వేయనున్నట్టు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శాకీర్ అహ్మద్ గురువారం పేర్కొన్నారు. ఈ వాహనం ప్రభుత్వ నిర్దేశిత రుసుం రూ.21,500గా నిర్దేశించారు. ఈ వేలంపాటకు వచ్చేవారు డిపాజిట్ రూపాయలు 3000 చేసి వేలం నందు పాల్గొనాలని, సెప్టెంబర్ 04 న ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిలో పాల్గొనాలని సూచించారు.


మాట్లాడుతున్న శాకీర్

నిఘా నీడలో జలాల్‌పూర్

- నేరాల నియంత్రణలో ఆదర్శంగా నిలుస్తున్న గ్రామం

నవతెలంగాణ-బాల్కొండ

గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి నేరాలకు తావు లేకుండా ఈ గ్రామం అందరకీ ఆదర్శంగా నిలుస్తుంది. దొంగతనాలు,నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని తద్వారా తమ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆ గ్రామంలో ఓ సంఘం సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. బాల్కొండ మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామం 2011 జనాభా లెక్కల ప్రకారం 1350 జనాభా కలిగి, గహాలు 343 ఉన్న ఓ చిన్న గ్రామం. ఇందులో దాదాపు 75 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉన్నాయి. ప్రతీ రోజు ఉదయం నుండి రైతులు, రైతు కూలీలు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడంతో ఈ గ్రామమంతా నిర్మానుష్యంగా ఉంటుంది. తద్వారా గ్రామంలో దొంగతనాలను,నేరాలను నియంత్రించేందుకు గురుడి రెడ్డి సంఘం సభ్యుల ఆలోచన అందరిని ప్రోత్సహించేలా చేసింది. 16 మంది కలిగిన ఈ సంఘం సభ్యులు ఏకమై 1,60,000 వ్యయంతో గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద, పలు కాలనీలోని కూడలిల వద్ద 15 సీసీ కెమెరాలను గతసంవత్సరం 6న బాల్కొండ ఎస్సై కే. గోపి చేతుల మీదుగా ప్రారంభించారు. అప్పటినుండి సీసీ కెమెరాల ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ, గ్రామంలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా నేరాలకు చెక్ పెట్టారు. సీసీ కెమెరాల పనితీరుపై ప్రతిరోజు వాటిని పర్యవేక్షిస్తామని ఒకవేళ పనిచేయని సందర్భంలో వాటిని ఒకటి రెండు రోజుల్లోనే సరి చేయడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీకి చెందిన 11 సీసీ కెమెరాలు ఉన్నాయని మొత్తం 26 సీసీ కెమెరాలతో జలాల్ పూర్ గ్రామం నేరాల నియంత్రణకు మండలంలోనే ఆదర్శంగా నిలుస్తుంది.


సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న దృశ్యం

మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహిస్తున్నాం.

సర్పంచ్ గడ్బుంద కల్పన



గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశమై సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తున్నాము. గ్రామములో ఇప్పటికే ప్రధాన రహదారులపై, పలు కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నాము. 25 సీసీ కెమెరాలతో మా గ్రామం మండలంలోనే ఆదర్శంగా నిలిచినందుకు చాలా సంతోషంగా ఉంది.

అందరికీ ఆదర్శంగా నిలిచారు

బాల్కొండ ఎస్సై కే.గోపి



జలాల్ పూర్ గ్రామంలో నేరాలకు తావు లేకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వీరిని ఆదర్శంగా తీసుకుని బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో కూడా అందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని, మా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం ద్వారా సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రతి గ్రామములో ప్రజలకు వివరిస్తున్నాము.

ప్రతిరోజు పర్యవేక్షిస్తాము

గుండెటి సంజీవ్-గురుడి రెడ్డి సంఘం సభ్యులు



నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ప్రాధాన్యతన తెలిసి16 మంది సభ్యులు కలిగిన గురుడు రెడ్డి కాపు సంఘం సభ్యులంతా ఏకమై 1,60,000 రూపాఅల వ్యయంతో 15 సీసీ కెమెరాలు గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేశాం. సీసీ కెమెరాలు పనితీరును మా సంఘం సభ్యులు ప్రతిరోజు పర్యవేక్షిస్తారు.

సామాన్య మహిళతో రాఖీ కట్టుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

'రాఖీ పండుగ' సోదర ప్రేమకు ప్రతీక అంటే ఏమిటో నిరూపించారు ఎమ్మెల్యే షకీల్ ఆమేర్. గురువారం బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన బీసీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ వేదికపై ఉండగా జనంలో నుంచి ఓ మహిళ వేదిక దగ్గరకు వచ్చి రాఖీ కడతానని చూపడంతో ఎమ్మెల్యే ఆమెను దగ్గరకు స్వయంగా వచ్చి మోకాళ్లపై కూర్చోని ఆ మహిళచేత రాఖీ కట్టించుకున్నారు. ఒక అన్నలా ఆమె ముందు చేయి చాపి సామాన్యుడిలా రాఖీ కట్టుకోవడంతో అన్న చెల్లెండ్ల అనుబంధానికి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ నిదర్శనమని వేదికపై ఉన్న వారు ఆయన గొప్పతనాన్ని కొనియాడారు.


రాఖీ కట్టించుకుంటున్న ఎమ్మెల్యే

మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ

- అవస్థలు పడుతున్న వాహనదారులు


లీకవుతున్న మిషన్ భగీరథ నీరు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ చౌరస్తా సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ కావడంతో నీరు ప్రధాన రోడ్డుపై ప్రవహించడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. గత పది రోజులుగా మిషన్ భగీరథ నీరు పెగాడపల్లి నుంచి బోర్గం గ్రామం వరకు వెళ్లే ఈ పైపులైను రోడ్డు మధ్య భాగంలో లీకేజీ కావడంతో రోడ్డు పైనుంచి నీరు వెళుతుంది. పైప్‌లైన్ లీకేజీ విషయంపై గ్రామ కార్యదర్శి మహబూబాలీని వివరణ కోరగా.. ప్రధాన రోడ్డుపై లీకేజీ ఏర్పడిందని మిషన్ భగీరథ అధికారులు వీటి మన మధ్య చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. మిషన్ భగీరథ అధికారులు మాత్రం గ్రామపంచాయతీలకు అప్పజెప్పినం అనడం సరైంది కాదని, ఇటీవలే మిషిన్ భగీరథ వీఆర్‌ఏలను కేటాయించారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు అయినందువల్ల మిషన్ భగీరథ సిబ్బంది తనకు సహకరించినట్లయితే రాత్రి సమయంలో జేసీబీతో లీకేజీలను మరమ్మతులు చేయిస్తానని ఆయన స్పష్టం చేశారు.

బ్రిడ్జి సరే.. రోడ్డేది..?


ప్రమాదకరంగా మారిన రోడ్డు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజీవాడి, కల్వరాల్ గ్రామాల మధ్యన బ్రిడ్జిని నిర్మించినా.. రోడ్డును ఇంకెప్పుడు నిర్మిస్తారని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డు ద్వారా ప్రజలు వందల మంది పద్మాజీవాడి చౌరస్తాకు వెళ్తుంటారు. ప్రతి బుధవారం వారంతపు సంత, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, ప్రాథమిక సహకారం, ఎరువుల, కోసం, ప్రైవేటు పాఠశాలకు చౌరస్తాకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ రోడ్డు గుండానే స్ప్రింగ్, సాయివిజ్ఞాన్, గౌతమ్ మోడల్ స్కూల్, విణీ విద్యాలయం పాఠశాలలకు బస్సులు ఈ రోడ్డు గుండానే వెళ్తుంటాయి. కల్వరాల్ గ్రామంలో నూతనంగా పల్లె దవాఖానను ఏర్పాటు చేశారు. అక్కడికి వెళ్లాలన్నా..ఈ రోడ్డు గుండా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే జాజాల సురేందర్ స్పందించి రోడ్డును నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మురికి కాల్వ కాదు.. సాగునీటి కాలువ


మురికి కాలువలా సాగునీటి కాలువ

నవతెలంగాణ-రెంజల్

నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆయకట్టు చివరి వరకు వెళ్లాల్సిన సాగునీటి కాలువ మురికి కాలువగా మారింది. సాటాపూర్ చౌరస్తాలో ప్రధానంగా హెూటల్ సముదాయాల వెనుక భాగంలోనున్న ఈ కాలువలోకి మురికి రావడంతో దుర్గంధంగా తయారైంది. ఈ ప్రధాన కాలువను శుభ్రం చేస్తే చివరి ఆయకట్టు రైతులకు సుమారుగా 400 ఎకరాలకు సాగునీటి అందించే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు. పలుమార్లు నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు. ఈ కాలువలో చెత్తాచెదారాన్ని తొలగించాలని రైతులు కోరుతున్నారు.

అనుబంధానికి ప్రతీక.. రక్షా బంధన్

- జిల్లా కలెక్టర్ జితేష్ వి

నవతెలంగాణ-తాడ్వాయి

అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. దేశ సంస్కృతి, జీవన తాత్వికతకు రాఖీ పండుగ వేదికని, ఏటా శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమిని రాఖీ పండుగగా జరుపుకుంటామని అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బాలసదనానికి చెందిన పిల్లలు జిల్లా కలెక్టర్‌కు రాఖీలు కట్టగా వారిని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ చాకలేట్స్‌తో కూడిన టిఫిన్ బాక్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సోదరులకు రాఖీ కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలుస్తారని సోదరీమణులు ఆకాంక్షిస్తారని అన్నారు. అంతే గాక మానవ సంబంధాలు, కుటుంబ అనుబంధాలు మరింత బలపడుతాయని రక్త సంబంధాల్లోని ఔన్నత్యం దిగ్విజీకృతం అవుతుందని అన్నారు. అనంతరం పిల్లలతో కలిసి కలెక్టర్ సెల్ఫీ ఫోటో దిగారు. అదనపు రెవిన్యూ కలెక్టర్ చంద్ర మోహన్‌కు కూడా బాలసదనం విద్యార్థినిలు రాఖీలు కట్టారు. అంతకుముందు బ్రహ్మకుమారీస్ రాజయోగిని, బీకే జయ, బ్రహ్మకుమారీస్ గంగ, కవిత, అనిల్, సునీత, మాతాజీ కలెక్టర్‌కు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి రమ్య, డిసిపిఓ స్రవంతి, బాలసదానం సూపరింటెండెంట్ సంగమేశ్వరి, బ్రహ్మకుమారీస్ పాల్గొన్నారు.

బీసీ కాలనీలో పేదల ఇండ్లపై దౌర్జన్యం


మాట్లాడుతున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న పేదల ఇండ్లపై రియాల్టర్ విజయకుమార్ దౌర్జన్యానికి పాల్పడి, స్థలం తనదేనంటూ బెదిరింపులకు దిగడం సరికాదని సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ గురువారం హెచ్చరించారు. పార్టీ నాయకులు బొర్ర సత్యనారాయణతో కలిసి నిరుపేదలు నివాసముంటున్న బీసీ కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40 సంవత్సరాలుగా నివాసముంటున్న నిరుపేదలు గ్రామపంచాయతీలో ఇంటి పన్ను చెల్లిస్తున్నారన్నారు. ఇల్లు నిర్మించుకోవడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం ఇల్లు నిర్మించుకోవడానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు బీసీ కాలనీలో నివాసముంటున్న నిరుపేదల ఇండ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉల్లాజీ సందీప్, వెంకవ్వ, సంధ్య, భూదేవి, సుశీల, విఠబాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణఎడపల్లి

మండలంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలను మహిళలు చిన్నారులు యువకులు స్నేహితులు పండగ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తోటి ఆడబిడ్డలు తమ గ్రామాల్లో అన్న తమ్ముళ్లకు ఆ కుటుంబ సభ్యులకు రాఖీలను కట్టారు. కోడలు సైతం తమ అమ్మగారింటికి వెళ్లి అక్కడ వారి కుటుంబ సభ్యులతో రాఖీలు కడుతూ స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పుట్టింటి ఆడపడుచులకు ఆ కుటుంబ సభ్యులు స్వీట్ల పంపిణీ చేశారు. చిన్నారి బాలికలకు తల్లిదండ్రులు తోబుటోలు నూతన వస్త్రాలను బహుకరించారు.

టెంటులోనే ఏఎన్ఎంల రాఖీ పండుగ

నవతెలంగాణ-నిజామాబాద్(కామారెడ్డి)

ఏఎన్ఎంలు టెంట్ లోనే రాఖీ పండుగ జరుపుకోవడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ అన్నారు. కామారెడ్డి ఆర్‌డిఓ ఆఫీస్ ముందు కాంటాక్ట్ ఏఎన్ఎంలు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం 17వ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నోటిఫికేషన్ వేయడం వలన కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు నష్టపోతారని, చదువుకొని వచ్చిన పిల్లలకు దీటుగా వీరు పరీక్ష రాయలేరని అన్నారు. 20 ఏళ్ల నుండి వీళ్ళు సర్వీస్‌లో ఉన్నారని, ప్రజలకు సేవ చేస్తున్నారని, దీనిని పరిగణనకు తీసుకొని వీళ్ళని పర్మినెంట్ చేయాలని అన్నారు. కాలేజీ నుండి చదువుకొని వచ్చిన పిల్లలతో పోటీపడి రాయడం సరైనది కాదని తెలిపారు. వీళ్ల సరిపోకపోతే అదనంగా ఇంకా కొత్త వారిని తీసుకోవాలని, అంతేగాని ఇలా చేయడం దుర్మార్గం అని తెలిపారు. సమ్మెలో ఉన్నవారికి షోకాజ్ నోటుస్ ఇచ్చి వీళ్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎవరైతే వీళ్ళకు అండగా ఉంటారో… వాళ్లపైన కూడా చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. డ్యూటీలలో చేరని వారికి ఇస్తామన్నా వెయిటేజ్ మార్కులు కూడా ఇవ్వమని బహిరంగంగానే చెప్తున్నారని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆడపడుచుల నోరు నొక్కడం బ్లాక్మెయిల్ చేయడం సిగ్గుమాలిన చర్య తెలిపారు. ఇప్పటికైనా కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను పర్మిట్ చేయాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టు ఏఎన్ఎంల నాయకులు లక్ష్మీ, దీవెన, రాజనీత, కవిత. లక్ష్మీ రేణుక, తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఏఎన్ఎంలు

యువకులు పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్
- గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-మద్నూర్

యువకులు పోటీ పరీక్షల కోసం పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖకు పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగే పోటీ పరీక్షల కోసం అందజేసిన పుస్తకాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో చౌల హనుమాన్లు స్వామి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకలుగా మార్చాలి..

మద్నూర్ మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన గురువారం సందర్శించి రోగులకు అందుతున్న చికిత్సలను పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దులో గల మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మారిస్తే సరిహద్దు రాష్ట్రాల ప్రజలకు ఇటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి ఐదు ఎకరాలపైన ప్రభుత్వ స్థలం ఉన్నందున ఈ మారుమూల ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని పలుమార్లు హామీలు ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే వంద పడకల ఆసుపత్రిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


పుస్తకాలను అందజేస్తున్న గంగాధర్

ఆరోగ్యం పట్ల అప్రమత్తత అవసరం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్‌కుమార్

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రభుత్వ పాఠశాలకు వచ్చే చిన్నారి బాలబాలికల పట్ల తల్లిదండ్రులు ఆరోగ్య జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజకుమార్ స్పష్టం చేశారు. మండల ంలోని తానాకలాన్ ఉపకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. జీరో నుంచి ఐదు సంవత్సరాలు పిల్లల పట్ల మహిళలు బాలింతలు వారి సంరక్షణ బాధ్యతలను చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారి ఐదు సంవత్సరాలు పిల్లలకు జ్వరం వస్తే తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లాలన్నారు. పిల్లలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం కూడా బాగుంటుందని ఆయన తెలిపారు. ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలోని ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విధి నిర్వహణలో ఉంటూ గల్లీగల్లీలో తిరుగుతూ ప్రజల ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకోవాలని ఆయన అన్నారు. మందులు అవసరం ఉన్న ప్రజలకు అందజేయాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు అంకితభావంతో పనిచేసినప్పుడే గ్రామంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. కలరా, మలేరియా తదితర వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశావర్కర్లు ప్రజలకు అవగాహన పరచాలని ఆయన ఉపదేశించారు. ఆరోగ్యం ఉపకేంద్ర పరిధిలో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్లు అంకితభావంతో విధులకు హాజరై ఏఎన్ఎంల, ఆశావర్కర్ల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. డెంగ్యూ, మలేరియా, కలరా అతి భయంకరమైన వ్యాధులు నుంచి ప్రజలను యువకులను పిల్లలను కాపాడాల్సిన బాధ్యత వైద్యుల పైనే ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఆయన వెంట సూపర్వైజర్ దేవా, కరుణ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైద్యాధికారి